జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :313 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 18 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్నే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం.

## హంద్రీనీవా ప్రాజెక్టుతో
# రైతులందరికి మేలు

- ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు
- రాయలసీమకు నీరివ్వడమే మా లక్ష్యం
- సీమ కరువు కాటకాలు తెలిసిన వ్యక్తిని
- ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా
- గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు



మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల చేసిన సిఎం చంద్రబాబు



## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



## తిరుమలలో చిరుతల సంచారం

భయాందోళనలో శ్రీవారి భక్తులు



## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఇండోర్ ముందంజ

ఐదు అవార్డులు గెల్చుకున్న ఆంధ్రప్రదేశ్

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారాయణ



## లిక్కర్ కేసులో అసలు దోషి జగన్

అందుకే ఎదురుదాడి విమర్శలు

మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి

## సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

**ఆకట్టుకున్న ఊరేగింపు..**
**డప్పు విన్యాసాలు**

సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది.



## కెసిఆర్ కుటుంబం కడుపునిండా
# విషమే

- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది

సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం



## బలూచి లిబరేషన్ దాడులు

వరుస ఘటనలతో పాక్ సైన్యం ఉక్కిరిబిక్కిరి

రెండ్రోజుల్లో 27మంది సైనికుల హతం





## అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు

క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

సిఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

## ఫోన్ ట్యాపింగ్ కేసు

### కేందరంమంత్రి బండికి సిట్ నోటీసులు



హైదరాబాద్:ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ ల స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు. గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేశారు.

కాగా.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయనుంది. గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

# కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే



న్యూఢిల్లీ: కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాలేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్‌ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు

34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు



కర్నూలు: రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శు భాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం. తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుందని బాబు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఐదేళ్లపాటు- రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు- కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది. శ్రీశైలం నుంచి ఎస్ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు-నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమ లో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు- ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్అండ్‌బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టు-కుంటు-న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం.

## లిక్కర్ కేసులో అసలు దోషి జగన్

నెల్లూరు: ఏపీ లిక్కర్ కేసులో అసలు బాస్ జగనేనని ప్రపంచానికి తెలిసిపోయిందని టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భయంతోనే జగన్ అతి క్రూర మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ డిప్రెషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల్లో విలన్స్ నరికేయండి.. ఆ నా కొడుకుని అని అంటారు.. నువ్వు కూడా అదే డైలాగ్ చెబుతావా? ఇటువంటి వాళ్లని చూస్తే రాజకీయాల్లోకి ఎందుకొచ్చామా అనిపిస్తుందని అంటూ కామెంట్స్ చేశారు. టీడీపీ ముఖ్య నేతలు ఏమి చేశారని జైళ్లకి పంపారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇళ్లు, పార్టీ కార్యాలయంపై దాడులు ఎందుకు చేయించారని నిలదీశారు. జగన్ బుద్ధిమంతుడు.. తాము అరాచకవాదులమా అంటూ ఫైర్ అయ్యారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. 11 సీట్లతో ప్రజలు ఈడ్చికొట్టారు. అసెంబ్లీకి రావంటావా? రిజైన్ చేయి, మీ ఎమ్మెల్యేలతో రిజైన్ చేయించు. సిట్ కేసులో రూ.3200 కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పు అంటూ సోమిరెడ్డి సవాల్ చేశారు. ఇన్ని కేసులు ఉన్నా నోరు మెదపవే. నీ

మద్యం తాగించి 33 మందిని చంపేశావ్? లక్షల మందిని బెడ్ ఎక్కించావ్?' అంటూ జగన్‌పై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అరాచక పాలన సాగించిన జగన ఇప్పుడు నీతులు పలుకుతున్నారని, మళ్లీ తమదే రాజ్యం అంటూ పోజులు కొడుతున్నారని మండిపడ్డారు. కలలో

కూడా ప్రజాలు జగన్‌ను నమ్మరని అన్నారు.

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

హైదరాబాద్: పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం,

సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ

సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు.

# అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు



హైదరాబాద్:తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు.సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు- ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ-ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు- హరీశ్ చెప్పారు.

# బలూచి లిబరేషన్ దాడులు



ఇస్లామాబాద్: బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి సలుపనివ్వడం లేదు.

వరుస దాడులతో విరుచుకు పడుతున్నారు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బీఎల్‌ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటు-చేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను , బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు- బీఎల్‌ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు- చెప్పింది. సమీపంలోని సైనిక కాన్వాయ్‌ను స్నైపర్లు లక్ష్యంగా చేసుకోవడంతో.. ఆ కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇక ముగ్గురు బీఎల్‌ఏ దళ సభ్యులు చనిపోయినట్లు- వచ్చిన వార్తలను ఖండించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. ఈ క్రమంలో వివిధరకాల వ్యూహాలను అమల్లోకి తెచ్చారు. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. బీఎల్‌ఏ చేసిన మొత్తం దాడుల్లో 700 మందికి పైగా చనిపోయారు. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు- బీఎల్‌ఏ చెబుతోంది. ఈ క్రమంలో

133 వాహనాలను లక్ష్యంగా చేసుకొంది. ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసింది. దీంతోపాటు- ఈ ఏడాది మొత్తం 45 వ్యూహాత్మక ప్రాంతాలను పాక్ నుంచి స్వాధీనం చేసుకొన్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి.

# సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

## ఆకట్టుకున్న ఊరేగింపు..డప్పు విన్యాసాలు

హైదరాబాద్: డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.




## తిరుమలలో చిరుతల సంచారం

### భయాందోళనలో శ్రీవారి భక్తులు



తిరుమల: గత కొంతకాలంగా తిరుమల శ్రీవారి భక్తులను చిరుత పులులు సంచారం భయాందోళనలకు గురి చేస్తున్నాయి. గత కొంతకాలం గా పలు ప్రాంతాల్లో చిరుత పులులు నడకదారులకు దగ్గర లోనే కనిపించడంతో ఆందో ళనకు గురయ్యారు. తాజాగా మరోసారి అలిపిరి జూ పార్క్‌కు సమీపంలోనే చిరుత సంచరించింది. గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఫారెస్ట్ విభాగం ఏర్పాటు- చేసిన ఇనుపకంచెను దాటి జూపార్క్ రోడ్డుపైకి వచ్చింది. అక్కడి నుంచి ఓ ప్రైవేటు- కంటి ఆసుపత్రి వరకు చేరుకుంది. రోడ్డుపక్కనే ఉన్న చిరుత పులిని చూసిన భక్తులంతా భయంతో పరుగులు పెట్టారు. పలువురు భక్తులు తమ సెల్‌ఫోన్లలో చిరుత పులిని వీడియో తీశారు. పలువురు భక్తులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దాంతో వారు అక్కడికి చేరుకొని చిరుత కోసం గాలిస్తున్నారు. చిరుత సంచారం అక్కడ ఉన్న సీసీకెమెరాల్లో రికార్డయినట్లు- తెలుస్తున్నది. చిరుత సంచారం నేపథ్యంలో నడకదారి భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు తక్షణం స్పందించి చిరుతను బంధించాలని కోరుతున్నారు. చిరుతలు అటవీ ప్రాంతం నుంచి బయటకు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని భక్తులు టీటీడీ అధికారులను కోరుతున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఇండోర్ ముందంజ



న్యూఢిల్లీ: కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెలుచుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ అవార్డులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్ లాల్‌తోపాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయ పూర్వకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ

భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు ఏపీ సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి నారాయణ వెల్లడించారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం


# కోహెడ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జ్ఞాపకార్థం.. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈకార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, దివ్యా దేవరాజన్ సేర్ప్ సీఈఓ, దాన కిషోర్, కలెక్టర్ లు హైమవతి,పమేలా సత్పతి స్నేహ శబరిష్,ఇతర అధికారులు.
పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలు.
కోహెడ మండలం లోని 38 గ్రామైక్య సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ ఇక నుండి పెళ్ళిళ్ళు, శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమం.స్టీల్ బ్యాంక్ లో టిఫిన్ ప్లేట్స్ మరియు లంచ్ ప్లేట్స్, వాటర్, టీ గ్లాస్ లు,కప్స్, డిష్ లు, బకెట్లు, చెంచాలు, వంటలకు అవసరమైన గిన్నెలు తదితర వస్తువులు పంపిణీ చేశారు.

## నగదు ప్రోత్సాహ బహుమతి అందజేసిన కళాశాల ప్రిన్సిపల్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు ఎస్ కే పి జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థినికి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేసిన కళాశాల ప్రిన్సిపల్ బసవయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి రావాలని కోరుకుంటున్నానని అలాగే మా కళాశాలలో చదివే విద్యార్థులకు మంచి మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహ బహుమతులు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఫిజిక్స్ లెక్చరర్ సుబ్బారావు కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీనివాసులు బోటనీ లెక్చరర్ గంటా వెంకటయ్య యాదవ్ జువాలజీ లెక్చరర్ సుకన్య మ్యాథ్స్ లెక్చరర్ భాగ్యలక్ష్మి కళాశాల పిడి ఓబుల్ రెడ్డి పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బనకచర్లపై తలోమాట చెప్పడం సరికాదు.!

**హుజురాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎజెండాలోని ఇతర అంశాలపై కేంద్రం నిపుణుల కమిటీని నియమించిందిగతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీతో కుమ్మక్కై క్రిష్ణా నీటిని తాకట్టు పెట్టింది.జల వివాదాలపై ఇరు రాష్ట్రాల సీఎంల మీటింగ్ కేంద్ర తొలి విజయం.ఏళ్ల తరబడి నెలకొన్న జలవివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నదే కేంద్ర అభిమతం.కేంద్రానికి ఇరు రాష్ట్రాలు సమానమేబీజేపీలో గ్రూపుల్లేవ్..ఉన్నదల్లా మోదీ గ్రూపేపార్టీ కోసం కష్టపడే వారందరికీ నిధులిస్తున్నా.గ్రూపుల పేరుతో రాజకీయాలు చేస్తే టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు పార్టీ కోసం పనిచేయకుండా బండి సంజయ్ వర్గమని మాట్లాడినా టిక్కెట్లు రావు.ఫోన్ ట్యాపింగ్ కేసులో 24న సిట్ ముందు విచారణకు హాజరవుతున్నాకాళేశ్వరంలో ఏ స్థాయిలో అవినీతి జరిగిందో అధికారుల అక్రమాస్తులే నిదర్శనం,
కాళేశ్వరంలో కేసీఆర్ కుటుంబం భారీ ఎత్తున దోచుకుందిసైకిళ్ల పంపిణీ చాలా మంచి కార్యక్రమం.
టెన్త్ చదివే వాళ్లందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా హుజూరాబాద్ లో గ్రూపు తగదాలు, కాళేశ్వరం, బనకచర్లపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:
బనకచర్ల విషయంలో ఇరు రాష్ట్రాలు తలో మాట చెప్పడం ఏ మాత్రం సరికాదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంత్రుప్తి వ్యక్తం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న జల వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించిందన్నారు. ఇరు రాష్ట్రాలు వేర్వేరు ఎజెండాలతో సమావేశానికి హాజరయ్యానని, అయినప్పటికీ ఆయా ఎజెండాలలోని అంశాలపై నిపుణులు, ఉన్నతాధికారులతో ఎక్స్ పర్ట్ కమిటీని నియమించిందన్నారు. కేంద్రం సాధించిన తొలి విజయమిది అని పేర్కొన్నారు. హుజూరాబాద్ లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలతో కలిసి మాట్లాడారు. 219 కోట్ల రూపాయల సీఆర్ఐఎఫ్ నిధులను కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చి రోడ్లు వేయిస్తున్నా. ఈసారి మరో రూ.150 కోట్లదాకా సీఆర్ఐఎఫ్ నిధులు తీసుకురాబోతున్నా. అట్లాగే అడిగిన వాళ్లందరికీ బోర్లు వేయిస్తున్నా. అయితే కొందరు కావాలనే గిరిగీసుకుని ఫలానా వర్గమని మాట్లాడితే మాత్రం వాళ్లకు టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు. అది బండి సంజయ్ వర్గమైనా సరే. ఇకనైనా అట్లాంటి వర్గాలను పక్కనపెట్టి అందరూ కలిసి ఒకేతాటిపైకి రావాలి.
మీకు ఇంకో విషయం చెప్పాలే. పార్లమెంట్ ఎన్నికల్లో నేను 2.25 లక్షల మెజారిటీతో గెలిచానంటే దానికి కారణం కార్యకర్తలు పడ్డ కష్టమే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వాళ్లకు టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత నేను తీసుకుంటా. అంతెందుకు జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి ఒకప్పుడు నాకు వ్యతిరేకంగా పనిచేశారు. కానీ విద్యార్థి దశ నుండే ఆయన కమిట్ మెంట్ ఏమిటో నాకు తెలిసి. అందుకే అధ్యక్ష పదవి ఇచ్చినం. దయచేసి ఇట్లాంటి వాటిని మీడియా కూడా ప్రోత్సహించొద్దని కోరుతున్నా.

## జ్ఞాన నిధి కేంద్రాలు గ్రంధాలయాలు.





**ఉదయం న్యూస్ వనపర్తి.**

రాష్ట్రంలోనే మొట్ట మొదటి డిజిటల్ లైబ్రరీని ప్రారంభించినఎంపి డా :మల్లురవి ఎమ్మెల్యే మేఘారెడ్డిలుప్రతి వ్యక్తికి గ్రంథాలయాలు జ్ఞాన నిధి కేంద్రాలుగా ఉపయోగపడతాయని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిలు అన్నారుగురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని వారు ప్రారంభించారుమారుతున్న కాలానుగుణంగా ఆధునికతను అందిపుచ్చుకునే రీతిలో ఈ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేశారని ఇందులో చదవడంతోపాటు వినటం కూడా జరుగుతుందన్నారుఈ ఆధునిక గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువత సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారుకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ల చైర్మన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మోడీ చేతిలో కీలుబొమ్మగా మారిన ఎన్నికల కమిషన్

### సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన భవిష్యత్తు పోరాటాలకు వేదికగా సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ వేదిక కాబోతున్నదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు తెలియజేశారు. గురువారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని ఎన్జీవో హెూం నందు నిర్వహించిన పార్టీ నియోజకవర్గ ప్రథమ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. మొదటగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించడం జరిగింది.

మహాసభ వేదికగా ఆయన ప్రసంగిస్తూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ శక్తులను సైతం తమకు అనుకూలంగా మార్చుకుంటున్నదని, కేంద్ర ఎన్నికల కమిషన్ సైతం మోడీ చేతిలో పావుగా మారిందని ఆయన విమర్శించారు. ఉత్తర భారత దేశంలో జరుగుతున్న ఎన్నికలలో బిజెపి వ్యతిరేక ఓట్లను రద్దు చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఓటర్ జాబితా పరిశీలన చేపట్టిందన్నారు. బిజెపి ప్రభుత్వం దేశ సంపదనంతా అంబానీ అదానిలకు దోచిపెట్టె కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని, అక్కడున్న అత్యంత విలువైన 24 రకాల ఖనిజ సంపదను దోపిడీదారుల చేతుల్లో పెట్టే ప్రయత్నం చేస్తున్నదని, ఈ దోపిడీని వ్యతిరేకిస్తున్న ఉద్యమకారులను నక్సలైట్ల పేరుతో చంపుతున్నారని దీనిని ప్రజాస్వామ్యవాదులంతా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టిడిపి వైసిపి పార్టీలు బద్ధ శత్రువులుగా ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలను మాయ చేస్తూ కేంద్రంలో బిజెపి ప్రవేశపెడుతున్న ప్రజా వ్యతిరేక బిల్లులకు ఒక్కటిగా ఓట్లు వేస్తున్నారని, మోడీ చేతిలో చంద్రబాబు, పవన్ బాబు,జగన్ బాబు ముగ్గురు బాబులు కీలు బొమ్మలుగా మారారని ఆయన ఘాటుగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో అనేక రకమైన ఆంక్షలు పెట్టి కోతలు కోస్తున్నారని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఆచరణలో కనిపించడం లేదని వారు ఘాటుగా విమర్శించారు. పార్టీ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి పైన రాయలసీమ జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ పైన ఎక్కడ కూడా మాట్లాడకుండా ఉన్న సమస్యలన్నీ గత ప్రభుత్వ వైఫల్యం అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వైసిపి ప్రభుత్వం హయాంలో అర్హులకు అన్యాయం జరుగుతుందంటూ ఎన్నికల సందర్భంగా మరియు నారా లోకేష్ యువగలం పాదయాత్ర సందర్భంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం బుక్కును ప్రదర్శిస్తూ నానా హంగామా చేసిన టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రస్తుతం అదే విధానాలను కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, గత ప్రభుత్వ విధానాలను అనుసరిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలలో కోత కోస్తూ తమ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలను ప్రజలకు అందిస్తున్నామని ప్రసార మాధ్యమాలలో గొప్పగా చాటుకుంటూ ఉన్నారని గమనిస్తున్నారని సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు. అలాగే గత ప్రభుత్వం చేసిన రేషన్ కార్డుల విభజన నిర్లక్ష్యం కారణంగా బద్వేల్ నియోజకవర్గంలో వేలాదిమంది ప్రజలు ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా ప్రకటించబడ్డారని ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా? అని వారు ప్రశ్నించారు. అందులో

భాగంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భవిష్యత్తు రాజీ లేని పోరాటాలకు కార్యచరణ రూపొందిస్తున్నదని ఈ నియోజకవర్గ మహాసభ అందుకు వేదిక కాబోతున్నదని ఈ ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహా సభకు జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు సంగటి చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్రాజు, జకరయ్య, అనిల్, రమణ మరియు నియోజకవర్గ నాయకులు రామరాజు విజయరావు బాబు నారాయణ జయపాల్ చంద్రపాల్ జయరామరాజు పాండు చంగల్ రాయుడు రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పుట్టా.. పట్టు మైదుకూరు అభివృద్ధితో పరుగులు

### శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పై ప్రత్యేక కథనం....

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

ఎన్నికల సమయంలో ప్రజలు నమ్మిన మాట పుట్టా గెలుపు.. అభివృద్ధికి మలుపు
ఆ మాటకు అనుగుణంగా మారిన మైదుకూరు దశ, దిశ రెండూ.కొందరు నాయకులు మాటలు చెబుతారు... కానీ పని చేసే నేతలు అరుదే.అలాంటి అరుదైన నాయకుడు మైదుకూరునదశలవారీగా అభివృద్ధిపథంలో నడిపిస్తున్నాడు.మాట ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే ధైర్యంతో ఉన్నాడు.రైతన్నలతో మమేకమై, విద్యార్థుల కోసం నడిచి, పేద ప్రజల కోసం ఆగిపోని ఆయన ప్రయత్నం,పాలనలో పారదర్శకతకి పరిపూర్ణ ప్రతిరూపం. వెనకబడిన ప్రాంతాన్ని వెలుగులోకి తీసుకొచ్చే అసలైన మార్గదర్శి. మాటలు కాదు, పని చేస్తూ చూపిస్తున్న నాయకుడు%ొ% ఆయనే, ఆయనే, మన మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్!మైదుకూరుకు మళ్లీ జన్మనిచ్చిన నాయకుడు... ప్రజల గుండెల్లోకి నడిచి వచ్చిన పేరు.. పుట్టా సుధాకర్ యాదవ్!మైదుకూరు ప్రత్యేక కథనంపల్లెల లో చూస్తే%ొ% అభివృద్ధి కనబడుతుంది.
ప్రజలను కలిస్తే%ొ% నమ్మకం వినిపిస్తుంది.ఈ రెండు కూడినప్పుడు రాజకీయంగా ఒక నాయకుడి గొప్పతనం ఎలా ఉంటుందో మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ జీవితమే ఉదాహరణ.వెన్నెలలోని వెదురులాంటి వ్యక్తిత్వం%ొ% ధైర్యంతో కూడిన మాటలు%ొ% పనితోనే పరిపూర్ణత. సామాన్య కుటుంబంలో జన్మించి, ప్రజలే తన శ్వాసగా మార్చుకున్న నేతగా ఆయన రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారు.1964 నవంబర్ 21న బ్రహ్మంగారిమఠం మండలం పలుగురాళ్లపల్లె పంచాయతీలోని కొత్తపల్లె గ్రామంలో జన్మించిన సుధాకర్ యాదవ్, తండ్రి పుట్టా వెంకటసుబ్బయ్య, తల్లి పోలమ్మ వారి మమతతో పెరిగారు. సాధారణ విద్యాబోధనతో ఇంటర్మీడియట్ వరకు చదివిన ఆయన, సమాజాన్ని చదవడమే తన నిజమైన విద్య అని విశ్వసించారు. రాజకీయ ప్రవేశం %-% ఓటముల నడుమ నిబద్ధతతో నడిచిన సాగరథి2012లో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన, మొదటిసారి 2014లో టిడిపి తరుపున పోటీ చేసి వైకాపా మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి చేతిలో ఓటమి చెందారు. 2019లో మళ్లీ ఓడిపోయారు. కానీ రెండు ఓటముల మధ్య ఆయన సేవా పయనం ఆగలేదు. 2018లో టీటీడీ పాలకమండలిలో చైర్మన్ గా నియమితులై అత్యంత నిష్టాభక్తులతో పని చేశారు. చివరికి ప్రజలు ఆయన కృషికి ధన్యవాదంగా 2024లో 20,950 ఓట్ల మెజారిటీతో గెలిపించి మైదుకూరు ఎమ్మెల్యేగా అభిషేకించారు. శాసనసభ నుంచి సచివాలయం వరకు పని చేయడానికే వచ్చిన ప్రజాప్రతినిధిఅధికారంలోకి వచ్చిన తొలి రోజునే ఆయన ధైర్యంగా ప్రకటించారు నన్ను గెలిపించినది... ప్రజలు. నేను ఒక పార్టీకి చెందిన వ్యక్తిని కాదు... ప్రతి కుటుంబానికి పని చేయడమే నా లక్ష్యంఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం బ్రహ్మంగారిమఠం నుండి బద్వేల్ మార్గాన్ని డబుల్ లైన్ చేసేందుకు హామీ, రేకులకుంట పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణానికి కోటి ఇరవై లక్షల రూపాయలతో శంకుస్థాపన, కృష్ణా జలాలను కన్యాలవాగు చెరువు, ఎల్లంపల్లి శెట్టి వారి చెరువులకు తీసుకురావడం, నియోజకవర్గంలోని డికేటి భూములపై స్పెషల్ కమిటీ, ఆక్రమణ భూముల పునరుద్ధరణ, నిరుపేద కుటుంబాల అర్హులకు పట్టాల పంపిణీ... ఇలా ఓ ప్రజానాయకుడు చేసే పనులన్నీ చకచకా సాగించేశారు.నీటి కోసం పోరాటంరాజోలి ఆనకట్ట నిర్మాణంపై శాసనసభలో ప్రస్తావించిన తొలినేతగా నిలిచారు. ఎర్ర చెరువు, అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్, ప్రాజెక్టులకు జీవం పోసిన విధానం రైతులకు ఎంతో మేలు చేసింది. వకీలేరు,సుంకేసుల కాలవ ఆక్రమణల తొలగింపు దువ్వూరు మండలం చల్లబసాయపల్లె డ్యామ్ వద్ద పరిశీలన చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేశారు.ఆరోగ్యం విద్య రంగాల్లో ఎమ్మెల్యే సంతకంమైదుకూరు నియోజకవర్గంలో నవోదయ పాఠశాల మంజూరు పట్టుబట్టి సాధించిన, పుట్టా.మైదుకూరు మున్సిపాలిటీలో అన్న క్యాంటీన్ ప్రారంభం, బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని కస్తూర్బా బాలికల జూనియర్ కాలేజ్ కు భూమి పూజ, మైదుకూరు మండలం జాండ్లవరం వీఆర్వో కాలనీకి చెందిన సంబటూరు మల్లికార్జున రెడ్డి కుమార్తె తేజ వర్ధిని వంటి పిల్లలకు సీఎం సహాయ నిధిలోనూ 2.5 లక్షల సాయం, చాపాడు, మిదుతూరు గ్రామాలలో హెల్త్ ఎమర్జెన్సీలకు వెంటనే స్పందించడం ఆయన సేవా మానవత్వాన్ని చూపుతుంది. బ్రహ్మంగారిమఠం అభివృద్ధికి భారీ బహుమతిబ్రహ్మంగారిమఠం



మండలంలో పుట్టినవాడిగా, ఆ ప్రాంతం అభివృద్ధే తన బాధ్యతగా భావించిన పుట్టా సుధాకర్ యాదవ్, ఇప్పటివరకు రూ. 3.40 కోట్లతో అనేక అభివృద్ధి పనులు ప్రారంభించారు. వాటిలో:కళ్యాణ మండపం నిర్మాణంటీటీడీ సదనంలో సీసీ ఫ్లోరింగ్ పనులు పోలేరమ్మ గుడిలో టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, పోలేరమ్మ ఆలయంలో ఫ్లోరింగ్ అభివృద్ధిసిద్దయ్య గారి మఠం లో వీధిలైట్లు, టాయిలెట్లు, వాటర్ ప్లాంట్లు, సీసీ రోడ్లు, మరుగుదొడ్లు, అభివృద్ధితో ప్రజలతో ఔరా అనిపించుకున్న నేత, మైదుకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఆయన పరిపాలన స్పష్టంగా కనిపించే మైలురాళ్లు. మున్సిపాలిటీ 23వ వార్డులో కస్తూర్బా స్కూల్ ఫౌండేషన్ స్టోన్, ముదిరెడ్డిపల్లెలో వాటర్ ప్లాంట్, మల్లేపల్లిలో చెరువులో ప్రమాదవశాత్తు ఐదుగురు పిల్లలు మృతి చెందగా వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల సాయం స్మశానాల ఆక్రమణలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కొరకు వేగంగా స్పందించేటి వంటి సంఘటనలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి. ప్రజలతో పయనం చేసినవారే ప్రజల గుండెల్లో నిలుస్తారు. మాటలకు పనే బలం తెచ్చిపెడుతుంది. మైదుకూరు నియోజకవర్గ ప్రజలు%ొ% సేవల నేత పుట్టా సుధాకర్ యాదవ్ లో ఆ నమ్మకాన్ని చూస్తున్నారు. ఆయన నాయకత్వంలో మైదుకూరు%ొ% అభివృద్ధి కొత్త గమ్యాన్ని చేరుతోంది!

# ప్రజా సంఘాల నాయకులను విమర్శిస్తే

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**





మాలల సంక్షేమ సంఘం జాతీయ నాయకుడు రామోజీ ఇమ్మానియేల్ పై పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జమ్మలమడుగు బిజెపి తాలూకా అధ్యక్షుడు కొండయ్యను కఠినంగా శిక్షించాలని ఆళ్లగడ్డ నియోజకవర్గం మాలల సంక్షేమ సంఘం నాయకుడు లక్ష్మయ్య జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష అఖిల భారత రజక సంఘం నాయకుడు ఆమడాల రమణ హ్యూమన్ రైట్స్ మూమెంట్ ఫర్ జస్టిస్ నాయకుడు కాజీ గౌస్ లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఆళ్లగడ్డ పట్టణంలోని ఐకాసా కార్యాలయంలో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి తరఫున ఎన్నో పోరాటాలు చేసిన మాలల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రామోజీ ఇమ్మానియేల్ ను ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేస్తూ ఒక రాజకీయ నాయకులను విమర్శించినట్టు ప్రజాసంఘాల నాయకులను విమర్శించడం తగదని వారు హితవు పలికారు రాజకీయ నాయకుడికి ప్రజాసంఘాల నాయకులకు ముందు తేడా తెలుసుకోమని సూచించారు అనుచిత వ్యాఖ్యలు చేసిన కొండయ్య పై పోలీసులు తక్షణమే స్పందించి అతని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు లేకపోతే జాతీయ స్థాయిలో ఉన్న ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**ఉదయం న్యూస్ వనపర్తి**






ప్రజలు డిజె సౌండ్ సిస్టమ్ సాంప్రదాయానికి స్వస్తి పలకాలనిచిన్నపిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ శబ్దాలతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధిస్తున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. వనపర్తి జులై -16: బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో సమావేశ భవనంలో జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులకు, డీజే యజమానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్‌లి జానపద కళాకారులు, చెక్కభజన మండలి, సాంస్కృతిక కళా మండలి, భజన మండలి వివిధ కళాకారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గణేష్ మండపాలు నిర్వాహకులకు ముత్యాలు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... అధిక శబ్ద తీవ్రత గల డిజె శబ్ద కాలుష్యాన్ని ఉత్సవాలు, శుభకార్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అందరికీ తెలుసనీ ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు ఈ డీజే సంపదాయానికి అలవాటు పడి తప్పతాగి విచ్చలవిడిగా చిందులు వేయడం ఒక ఫ్యాషన్ గా మారిందని ఆయన వివరించారు. సాంప్రదాయ బద్ధంగా జరగాల్సిన గణేష్ ఉత్సవాలలో డీజే సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారిందని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తి జిల్లా పరిధిలో గణేష్ ఉత్సవాలలో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్ మరియు బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా శబ్ద శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు మరియు ప్రజలు ప్రజాప్రతినిధులు షేర్ బ్యాండ్, సన్నాయి, డిల్లెం బల్లెం, కోలాటం, చెక్కభజన, పండరి భజన, ముత్య ప్రదర్శనలతో ఉత్సవాలు జరుపుకుంటూ శబ్దకాలుష్యాన్ని నివారిస్తూ దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో అందరూ భాగస్వాములు కావాలని పండుగలు సంప్రదాయంగా జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరు సహకరిస్తూ రాష్ట్రంలోని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ కోరారు.

ఈ డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే (%దీచీూ ) 223, 280, 292, 293, 324, దీచీూ% 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు.

ఈ నిషేధిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

అదేవిధంగా మీసాల రాము కళాకారుడు రాసిన "కలియుగం కలికాలం ఏమాయనో" అనే పాట సీడీని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులకు, కళాకారులను ఎస్పీ శాలువాతో సన్మానించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు

**పత్తికొండ/తుగ్గలి: ఉదయం న్యూస్:**





నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ నుండి హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేసే కార్యక్రమానికి గురువారం రోజున ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శామ్ బాబు పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుజ్జాన్ని అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా అధికార యంత్రాంగం, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యే లు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# యువజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పెద్దుల్లపల్లి ప్రభాకర్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఒంగోలు లో గురువారం జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి సమావేశంలో పెద్దుల్లపల్లి ప్రభాకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అయన మాట్లాడుతూ.... రాష్ట్రములో నిరుద్యోగ సమస్యలు మరియు హక్కులకోసం యువజన సమాఖ్య నిరంతర పోరాటాలు చేస్తుందని, రాష్ట్రము లో ఖాలీగా ఉన్న 2లక్షల 50 వేల ఉద్యోగాల భర్తీ మరియు ఉద్యోగ జాబ్ క్యాలెండరు మరియు తొలగించిన వాలంటీర్ ఉద్యోగాలను కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులను సమీకరించి ఉద్యమం చేస్తుందని అదేవిధంగా కడప జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్కిల్ సెన్స్ సర్వే ద్వారా 6లక్షల పైగా
నిరుద్యోగులను గుర్తించారని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా 1లక్ష 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరియు జిల్లాలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడం ద్వారా కొంతవరకు నిరుద్యోగులకు బాసటగా గా ఉంటుందని కడప జిల్లా నిరుద్యోగుల అకాంక్ష అయిన ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభించాలని అయన డిమాండ్ చేసారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



లోకకల్యాణంకోసం శ్రీశైలం దేవస్థానం గురువారం రోజు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# పుస్తకాలు పంపిణీ చేయనిదే యూనిట్ పరీక్షలు ఎలా రాయాలి

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



పత్తికొండ ప్రభుత్వాలు జూనియర్ కళాశాలలో విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు కావస్తున్న కూటం ప్రభుత్వం పుస్తకాలు పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటని విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చదువులు బాగుంటాయని తమ తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలో చేర్పిస్తే కానీ ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం పుస్తకాలు పంపిణీ చేయడంలో విఫలమైందని కళాశాలలో చేరి ఇంతవరకు పుస్తకాలుగా పోవడం వలన మేము మోసపోయాం అంటూ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన తర్వాతే యుని టెస్ట్ పరీక్షలు ప్రారంభించాలని వారు కోరడం జరిగింది ఏఐఎస్ఎఫ్ జూనియర్ కళాశాల సెక్రటరీ రంగస్వామి అధ్యక్షులు బాబు పుస్తకాలు పంపిణీ చేయని యెడల విద్యార్థులు సమకూర్చుకొని ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు అలాగే ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక్క సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో నాణ్యత లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మనోహర్ కృష్ణ దివాకర్ పాల్గొన్నారు.

# టీడీపీ, కీ మరో గవర్నర్ పదవి..!

## పోటీలో రాయలసీమ నుంచి కే ఏ కృష్ణమూర్తి !యనమల రామకృష్ణుడు!

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



తెలుగుదేశం పార్టీకి కూటమి ప్రభుత్వంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్రంలో కూడా అధికారంలో ఉన్న విషయం తెలిసినదే. నిన్నగాక మొన్న తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నేత అశోక గజపతిరాజు ను గోవా గవర్నర్గా నియమించిన విషయం పాఠకులకు తెలిసింది. అయితే తాజాగా మరో గవర్నర్ పదవిని తెలుగుదేశం పార్టీకి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ గవర్నర్ పదవి చేపట్టడానికి రాయలసీమ ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కేఈ కృష్ణమూర్తి ముందు వరుసలో ఉండగా, తర్వాత తెదేపా సీనియర్ నేత అనేకసార్లు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన సీనియర్ నేత పోలిట్ బ్యూరో సభ్యులు అయిన యనమల రామకృష్ణుడు కూడా ఈ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. వీరి ఇరువురిలో త్వరలో రాబోయే మరో గవర్నర్ పదవి ఎవరిని వరించబోతుందో వేచి చూడాల్సిందే. అయితే బిజెపి

ఏపీ కేంద్రంగా రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్డీఏ బలోపేతంలో భాగంగా బీజేపీ అధినాయకత్వం వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. మిషన్ 2029 వ్యహాల ను అమలు చేస్తోంది.

కీలక పదవుల్లో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజును గోవా గవర్నర్ గా నియమించారు. కాగా, తాజా చర్చల్లో భాగంగా టీడీపీకి మరో గవర్నర్ పదవితో పాటుగా కేంద్రంలోని కీలక నియామకాల్లోనూ అవకాశం కల్పించాలని నిర్ణయించారు. టీడీపీ మరో సీనియర్ నేతకు గవర్నర్ పదవి ఖాయంగా కనిపిస్తోంది.

**టీడీపీకి ప్రాధాన్యత**

బీజేపీ అధినాయకత్వం ఎన్డీఏ విస్తరణలో భాగంగా భాగస్వామ్య పక్షాలకు ప్రాధాన్యత పెంచుతోంది. త్వరలో బీహార్ .. ఆ తరువాత తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. టీడీపీకి కేంద్ర కేబినెట్ లో రెండు మంత్రి పదవులు దక్కాయి. తాజాగా టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజును గోవా గవర్నర్ గా నియమించారు. 2014-2018 మధ్య కాలంలో ఎన్డీఏలో టీడీపీ భాగస్వామిగా ఉన్న సమయంలో గవర్నర్ పదవి పైన హామీ దక్కింది. అయితే, అమలు కాలేదు. ఈ సారి తొలి ఏడాది పూర్తవుతూనే గవర్నర్ పదవి పైన నిర్ణయం తీసుకోనున్నారు. ఇదే సమయంలో టీడీపీకి ప్రాధాన్యత కల్పిస్తూ మరో గవర్నర్ పదవి పైన హామీ దక్కినట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం.

**మరో గవర్నర్ పదవి..!**

టీడీపీకి మరో గవర్నర్ పదవి పైన టీడీపీ నుంచి చంద్రబాబు ఎవరికి అవకాశం కల్పిస్తారనేది చర్చ జరుగుతోంది. అశోక్ గజపతి రాజు కు ఖరారు వేళ అనేక సమీకరణాలు కలిసి వచ్చాయి. పార్టీ ఆవి ర్భావం నుంచి ఉన్న నేత కావటంతో పాటుగా వివాద రహితుడు.. ఆయన వర్గానికి చెందిన వారికి ప్రస్తుత కేబినెట్ లో అవకాశం దక్కలేదు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన నేతగా అశోక్ గజపతి రాజు గవర్నర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక, బీసీ - ఎస్సీ వర్గాల నుంచి రెండో గవర్నర్ పదవి పైన చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. సీనియర్ నేత యనమల సైతం ఈ రేసులో ప్రము ఖంగా ఉన్నా .. ఆయనకు రాజ్యసభకు అవకాశం కల్పిస్తారని అంచనా వేస్తున్నారు. దీంతో, రెండో గవర్నర్ పదవి రాయలసీమ కు చెందిన బీసీ నేతకు ఇస్తారనే వాదన వినిపిస్తోంది.

**చంద్రబాబు ఛాయిస్**

రాయలసీమ నుంచి చంద్రబాబుతో కలిసి కాంగ్రెస్ లో పని చేసి.. ఆ తరువాత టీడీపీలో అనేక కీలక పదవులు నిర్వహించిన కేఈ క్రిష్ణమూర్తి పేరు తెర మీదకు వచ్చినట్లు సమాచారం. అయితే, కేఈ కుమారుడికి 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. పత్తికొండ నుంచి గెలుపొందారు. ఆ తరువాత కేఈ క్రిష్ణమూర్తి రాజకీయంగా క్రియాశీలకంగా లేరు. 2014-19 కాలంలో డిప్యూటీ సీఎం హోదాలో కేఈ పని చేసారు. దీంతో.. ఈ సారి గవర్నర్ పదవి బీసీ వర్గానికి ఇవ్వాలని చంద్రబాబు ఆలోచనగా చెబుతున్నారు. ఇక.. జాతీయ స్థాయిలో కీలక నియామకాల్లోనూ టీడీపీకి చెందిన ఏపీ - తెలంగాణ నేతలకు అవకాశం దక్కనుంది. ఈ మేరకు టీడీపీ నుంచి జాబితా కోరినట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. దీని ద్వారా త్వరలోనే టీడీపీ నేతలకు కీలక పదవులు దక్కే అవకాశం కనిపిస్తోంది.

# వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు ను కలిసిన బత్తిన వెంకటరాముడు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ,సహకార శాఖ మంత్రిఅచ్చెంనాయుడు ను ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెన్నంపల్లి మహబూబ్ బాషా లు గురువారం రోజున మంత్రి క్యాంపు కార్యాలయం నందు పూల బోకెను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రి అచ్చెం నాయుడుతో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి మరియు మార్కెట్ యార్డ్ ల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేయాలని వారు తెలియజేశారు. రాయలసీమలో అత్యంత వెనుకబడిన పత్తికొండ నియోజకవర్గంను అభివృద్ధి చేయాలని వారు తెలియజేశారు. అదేవిధంగా పత్తికొండ మార్కెట్ యార్డ్ ను మరింత అభివృద్ధి చేయాలని వారు మంత్రికు తెలియజేశారు. దీనిపై మంత్రి అచ్చెం నాయుడు సానుకూలంగా స్పందించారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మహబూబ్ బాషా లు తెలియజేశారు.

# అభివృద్ధికి నోచుకునే మ్యాలిగనూరు గ్రామం

**కౌతాళం ఉదయం న్యూస్::**



పవిత్ర పుణ్యక్షేత్రం నది ఒడ్డున వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి గ్రామం అయినా మ్యాలిగనూరు గ్రామంలో అనేక సమస్యలు ఉన్న నాయకులు గాని ప్రభుత్వ అధికారులు గాని పట్టించుకునే నాథుడే కారువయ్యారని గ్రామస్తులు వాపోయారు. గత సంవత్సరాలైనా ఒక్క సీసీ రోడ్డు కూడా ఆ గ్రామంలో లేదనిసరైన డ్రైనేజీ వ్యవస్థ కూడా లేదనిసెలరుల పారుతున్న తుంగభద్ర నది పక్కనే గుప్పెడు నీళ్ళు తాగడానికి నీటి సమస్యలు ఉన్నాయనిగ్రామంలో మరుగుదొడ్లు లేక స్త్రీలు చాలా అవస్థలు పడుతున్నారు. వారు పోవడానికి కూడా సరైన స్థలం కూడా లేదని గ్రామస్తులు వాపోతున్నారు. మండలం పరిధిలో ఉన్న మ్యాలిగనూరు గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించవలసిందిగా రాజకీయ పెద్దలను ప్రభుత్వ అధికారులను కోరుచున్నారు.

# ముఖ్యమంత్రి గారూ ఆర్థిక హామీల అమలులో నిర్లక్ష్యం ఏల?-ఎస్.టి.యు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఆర్థిక పరమైన అంశాలపై ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని వహిస్తోందని ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ఎస్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. ఎస్ టి యు బద్వేల్ ప్రాంతీయ సమావేశం రీజియన్ కన్వీనర్ శ్రీ సుబ్బరాయుడు అధ్యక్షతన బద్వేలులో నిర్వహించడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న మల్లు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలు మరియు 2025 జులై నాటికి 4 డి.ఏలు పెండింగ్‌లో ఉన్నాయని,గతంలో ప్రకటించిన 9 విడతల డి.ఏల బకాయిలు,సి.పి.ఎస్ ఉద్యోగులకు 2018 జూలై, 2019 జనవరి డి.ఏ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. ఈ ప్రభుత్వం పెన్షనర్లను తీవ్రంగా మోసం చేస్తోందని చనిపోయిన వారికి మట్టి ఖర్చులు కూడా ఇవ్వలేదని, పదవీ విరమణ చెందిన వారికి 2022 నుండి లీవ్ ఎన్ క్యాష్ మెంట్ బిల్లులు ఇంతవరకు మంజూరు చేయలేదని,సకాలంలో ఉద్యోగులకు పిఆర్సీ అమలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి గారు సంఘాలతో ఇంతవరకు చర్చలకే ఆహ్వానించలేదని తెలిపారు. 12వ పీఆర్సీ కమీషన్ ప్రకటించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతరభృతి ప్రకటించకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. గత పాలకులు వలే మీరూ కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు అన్యాయం చేయవద్దని ముఖ్యమంత్రి గారిని కోరారు. అలాగే ప్రస్తుత డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారానే పాఠశాలల్లోని ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల భారం పెరుగుతోందని, తిరోగమన విధానాలతో విద్యా ప్రమాణాలు మెరుగు కాలేవని ఉపాధ్యాయులు ప్రశాంతంగా బోధనాభ్యసన కార్యక్రమాలపై దృష్టి పెట్టేలా చూడాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు, మంత్రిగారికి సూచించారు.

ఉదయం న్యూస్



# పవిత్రమైన పాపాఘ్న నదిని కాపాడండి

## పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ద్రవ కుమార్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా చక్రాయపేట మండలంలో పాపాఘ్న నది తీర ప్రాంతాలు ఆక్రమునకు గురవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో గురువారం చక్రాయపేట తాసిల్దార్ విజయలక్ష్మిని కలిసి ఆక్రమణకు గురైన పాపాఘ్న నదిని కాపాడాలని వినతిపత్రం అందించారు. పాపాగ్ని నదీ తీర ప్రాంతంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పంటలు సాగు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గాలివీడు నుండి వేంపల్లి వరకు నదిలో పంటలు సాగు చేస్తున్నారని దీంతో పాపాఘ్న నది కుంటలా కనిపిస్తోందని ఆయన చెప్పారు. గతంలో కూడా ఈ నది ఆక్రమణకు గురైందని అప్పట్లో వరదల కారణంగా నదీ తీర ప్రాంతాలు కొట్టుకుపోయాయని అయినా కూడా తిరిగి కొందరు అక్రమార్కులు పాపాఘ్న నదిలో పైర్లు సాగు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంటలకు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడం వల్ల స్వచ్ఛమైన పాపాఘ్న నది కలుషితం అవుతుందని చెప్పారు. పాపాఘ్న నది ఎంతో పవిత్రమైనదని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన చెప్పారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పాపాఘ్న నదిని కాపాడాలన్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందిస్తానని చెప్పారు. అయినప్పటికీ కూడా చర్యలు లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట మండల అధ్యక్షులు రామాంజనేయులురెడ్డి , వేంపల్లి మండల ఆదిక్షులు రామకృష్ణ ,జిల్లా నాయకులు యామయ్య, బద్రినాథ్, మండల నాయకులు నరేంద్ర, ఆంజనేయులు నాయక్ ,బద్రప్ప, నరేంద్ర, రమణ రెడ్డి, సాయి, వినయ్, శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్యామ్ , ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మొదలైన దక్షిణాయణం...

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

అయనాలు రెండు సంవత్సరానికి, ఒకటి ఉత్తరాయణం, రెండవది దక్షిణాయణం మంగళవారం వరకు ఉత్తరాయణంలో ఉన్న సూర్యభగవానుడు గురువారం నుండి దక్షిణాయనంలోకి వచ్చాడని పురాణాలు చెబుతున్నాయి.

దక్షిణాయణం అంటే సూర్యుడు దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని తెలుసు. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయాణం' అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయణం' అని అంటారు.



మన పూర్వికులు సూర్య భగవానుని గమనం ప్రకారం యుగాలు గానూ, యుగాలను సంవత్సరములు గానూ, సంవత్సరములను మాసములు గానూ, మాసములను వారములు గానూ, వారములను రోజులు గానూ, రోజులను జాములు గానూ, జాములను ఘడియలు గానూ కాల గమనాన్ని తెలుసుకోవటానికి విభజించారు.

సంవత్సరంలో ఉన్న 12 మాసములను రెండు ఆయనాలుగా విభజించారు. సనాతన ధర్మంలో అంటే మతం కాదు. ఇది ఒక శాస్త్రీయమైన జీవినవిధానం. దీనిలో మన పూర్వీకులు అనేకానేక శాస్త్రీయ అంశాలను జోడించి నిత్యనూతనంగా మనకు అందించారు. భారతదేశంలో ప్రాచీనకాలం నుంచి కాలగణ%శీ% అద్భుతంగా చేశారు.

'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. భూమి తనచుట్టూ తాను రోజుకు ఒకసారి తిరుగుతుంది. అందువలన పగలు, రాత్రి ఏర్పడుతున్నాయి. ఒక పగలు, ఒక రాత్రి ఇవి పూర్తీ కావడానికి 24 గంటల సమయం పడుతుంది. ఖగోళ శాస్త్రం ప్రకారం జనవరి 15 నుంచి జూలై 15 వరకు ఉత్తరాయణం, జూలై 16 నుంచి జనవరి14 వరకు దక్షిణాయణం అని అంటారు. సూర్య గమణాన్నిబట్టి మన భారతీయులు కాలాన్ని రెండు భాగాలుగా విభజించారు.

భూమధ్యరేఖకు ఉత్తరదిశలో సూర్యుడు కనిపిస్తే ఉత్తరాయణమని, దక్షిణంగా సంచరించినప్పుడు దక్షిణాయమని అన్నారు. ఏడాదిలో 6 నెలలు ఉత్తరాయణం. 6 నెలలు దక్షిణాయణం. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు ఉత్తరాయణం. కర్కాటక రాశిలోకి ప్రవేశించినప్పుడు ద ్ క ్ష ి ణ ా య ్ ం ణ ం ప్రా ర ం భ మ వు త ుం ది. స ం క్ర మ ణ ం ప్రవేశించిన తరువాత మొదటి 6 గంటల 49 నిముషములు పుణ్యకాలంగా, 2 గంటల 16 నిమిషములు అత్యంత పుణ్యకాలంగా శాస్త్రములందు చెప్పబడింది. ఆ సమయంలో స్నాన, దాన, జపాదులేవైనా అధిక ఫలితాలనిస్తాయి. ఖగోళ శాస్త్రం ప్రకారం.. సూర్యుడి గమనంలో మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు.

మానవ కార్యకలాపాలపై ఆధారపడిన ఈ సమయం నుండి ప్రకృతిలో సమూల మార్పులు పుష్కలంగా ప్రారంభమవుతాయి.

ఈ దక్షిణాయణంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు. ఆధ్యాత్మిక పరంగా ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయణం దేవతలకు రాత్రి కాలం.

ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇలాంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సాయం ఎంతో అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో ఉపాసనలు, యజ్ఞాలు, జపాలు, అభిషేకాలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం అయినది. శ్రీహరి ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున యోగ నిద్రలోకి వెళ్లి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు నిద్రలేస్తారు. ఈ సమయంలో యోగులు, మఠాధిపతులు చాతుర్మాస దీక్షను చేపడతారు.

శాస్త్రీయంగా దక్షిణాయణంలో సూర్యకాంతి భూమి మీద తక్కువగా ప్రసరిస్తుంది. ఫలితంగా జీవులలో రోగనిరోధకశక్తి క్షీణించి రోగాల బారిన పడతారు. వీటిని నిరోధించడానికి ఈ కాలంలో బ్రహ్మచర్యం, ఉపసాన, తరుచుగా ఉపవాసాలు, పూజలు, వ్రతాల పేరుతో పాటించే నియమాలు రోగనిరోధక శక్తిని పెంచి, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి.

దక్షిణాయనం నుంచి పగలు తక్కువ సమయం, రాత్రి వేల ఎక్కువ సమయం ఉంటుంది.

# నాగిశెట్టిపల్లె రైతులకు ఊరట

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో దారి సమస్యకు పరిష్కారం**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలోని నాగిశెట్టిపల్లె గ్రామంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న దారి సమస్యకు ప్రజా నేత మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో బుధవారం పరిష్కారం లభించింది. నాగిశెట్టిపల్లె దిరశవంచ, గ్రామ సరిహద్దులో నాగిశెట్టిపల్లె రైతులు తమ సాగుభూములకు వెళ్లేందుకు ఉపయోగిస్తున్న దారిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా కంచెలు వేసి మూసివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని రైతులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు వినతిపత్రాల ద్వారా వివరించారు. దీనిపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, పోలీసు బలగాలతో కలిసి స్థలాన్ని సందర్శించి, ఆక్రమణ కంచెలను తొలగించారు. తద్వారా రైతులకు మళ్లీ పొలాల దారి అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ "ఇది ప్రభుత్వ భూమి రైతులు వారి పొలాలకు వెళ్లేందుకు దారిగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, ఈ భూమిలో అక్రమంగా కంచెలు వేసిన వారిపై అవసరమైన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు. ఈ పరిణామంపై నాగిశెట్టిపల్లె రైతులు %మీరూ% పుట్టా సుధాకర్ యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

"ఎన్నో ఏళ్లుగా సమస్యతో బాధపడుతున్న మాకు న్యాయం జరిగిందని భావిస్తున్నాం. దారి లేక వ్యవసాయం చేయలేని స్థితి నుంచి మళ్లీ వెలుగులోకి వచ్చాం," అని భావోద్వేగంతో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ"రైతన్నల కడుపు నింపే వ్యవసాయ భూమికి మార్గం చూపిన నేత పుట్టా సుధాకర్ యాదవ్, అని ఆయన్ని ఎప్పటికీ మరిచిపోలేం, అంటూ వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

**ఉదయం న్యూస్: దేవనకొండ జూలై 17**



మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని, అలాగే మండల కేంద్రంలోని పీహెచ్సీ నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కొనసాగించాలని ఏఐవైఎఫ్ ఏఐఎం మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. రవి కుమార్, ఎం. రామాంజనేయులు లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం దేవనకొండ ఇంచార్జి ఎంపీడీవో గారిని కలిసి మండలంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో గల పీహెచ్సీ నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయకపోవడం వలన వ్యయ ప్రయాసలను ఎదుర్కొని దూర ప్రాంతాలకు వెళ్ళి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అందువల్ల పీహెచ్సీ నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు కొనసాగించాలని వారు కోరారు. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు లేక రోడ్ల పైననే మురుగునీరు ప్రవహించి దుర్గంధ భరితంగా ఉన్నదన్నారు. అలాగే సి.సి రోడ్లు లేకపోవడం వలన వర్షాలు వస్తే రోడ్లన్నీ జలమయమై కాలనీ ప్రజలు నడవలేని పరిస్థితిలో కొన్ని వార్డులు ఉన్నాయన్నారు. అలాగే కొన్ని కాలనీల నందు వీధిలైట్లు లేక రాత్రి సమయంలో వీధి కుక్కల బెడదతో పాటు విష సర్పాలు సంచరించడం వలన వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గతంలో అనేకమార్లు అధికారులను కోరినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులకు సిఫారసు చేసి చేతులు దులుపుకోవడం తప్ప పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేశారు. విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. దేవనకొండ మేజర్ గ్రామపంచాయతీ నందు గత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన ఇనుప విద్యుత్ స్తంభాల వల్ల ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నందున వాటి స్థానంలో నూతన (సిమెంట్) విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో చెత్తాచెదారం వేయుటకు డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి మేజర్ గ్రామపంచాయతీలో సేకరించిన చెత్తాచెదారంను డంపింగ్ యార్డ్ నందు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంత మార్కెట్ కు ప్రహరీ గోడ నిర్మించి మార్కెట్ నందు షెడ్డులు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చాలన్నారు. గ్రామపంచాయతీ నందు తాగునీటి అవసర నిమిత్తం ఏర్పాటు చేసిన పైప్ లైన్లు అస్తవ్యస్తంగా ఉండడం వల్ల పైపులకు లీకులు ఏర్పడి కలుషిత నీరు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీటి పైప్ లైన్ వ్యవస్థను క్రమపద్ధతిలో నిర్వహించాలన్నారు.

## తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కె.కార్తీక్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలం నూతన తహసిల్దార్ గా కె.కార్తీక్ గురువారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కలెక్టరేట్ లోని పి ఓ టి సెక్షన్ లో పదవి బాధ్యతలు నిర్వహించేవారు. ప్రమోషన్ పై బి.మఠం మండల తాసిల్దార్ గా ఇక్కడికి రావడం జరిగింది. అనంతరం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు చంద్ర ఓబుల్ రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి పోల్ రెడ్డి సాంబశివరెడ్డి పూజా శివయ్య తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

## మెగా ఆయిల్ ఫాం ప్లాంటేషన్ కార్యక్రమాం

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లాలో మెగా ఫామ్ ఆయిల్ ప్లాంటేషన్ లో బాగంగా 143 ప్రాంతాల్లో 23 గ్రామాల్లో 674 ఎకరాల్లో ఫాం ఆయిల్ ప్లాంటేషన్.కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ఏనుగు రామారావు వ్యవసాయ పొలంలో 50 ఎకరాల్లో ఫాం ఆయిల్ సాగు ప్రారంభం. కోహెడ మండలంలో 2025- 26 లో 359 ఎకరాల ఫాం ఆయిల్ సాగు లక్ష్యంగా పెట్టుకున్న అధికారులు.తెలంగాణ లో ఇప్పటి వరకు 50,455 ఎకరాల్లో ఫాం ఆయిల్ సాగు చేస్తున్న రైతులు.సిద్దిపేట జిల్లాలో 3747 మంది రైతులు 12,242 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న రైతులు.కార్యక్రమంలో పాల్గొన్న జంగా రాఘవ రెడ్డి ఆయిల్ ఫాం కార్పోరేషన్ చైర్మన్, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్లు,వ్యవసాయ శాఖ అధికారులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ఈ భూమిలో రామారావు ఇప్పటికే 30 ఎకరాల ఆయిల్ ఫాంసాగు చేస్తున్నారు.. ఇప్పుడు మరో 50 ఎకరాల్లో మెగా ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారు.

ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారు పంట ను నర్మేట లో ఉత్పత్తి ప్రారంభం అయిన తరువాత ఇక్కడే తీసుకుంటారు.ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభం కాగానే మీ పంట నుండి ఫ్యాక్టరీ వరకు రవాణా ఖర్చు వారే భరిస్తారుకోతుల బెడద ఉండదు అకాల వర్షాల ఇబ్బందులు ఉండవు.

రైతుకు 10 ఎకరాలు ఉంటే 5 ఎకరాలు ఆయిల్ ఫాం సాగు చేయండిమన దేశంలో ఆయిల్ ఫాం సాగు తక్కువగా ఉండడం వల్ల లక్షల కోట్ల విలువైనవి దిగుమతి చేసుకుంటున్నాం.రైతుల ఆకాంక్షల కు అనుగుణంగా మంచి ధరతో ఆయిల్ ఫాం కొనుగోలు చేస్తారుహార్టికల్చర్ అధికారుల సహకారంతో ఆయిల్ ఫాం సాగు మంచి దిగుబడి వెచ్చెల చూసుకోవాలి.ఇటీవల గుజరాత్ లో అమూల్ పాల ఫ్యాక్టరీ ఉత్పత్తి అయ్యే కేంద్రాన్ని చూసానుకురియన్ క్షీర విప్లవాన్ని తీసుకొచ్చారు.. లక్షల లీటర్లు ఎక్కడ పాలు ఉత్పత్తి అవుతున్నాయి.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫాం పై మంచి అనుభవం ఉంది.. 30 సంవత్సరాలుగా ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారు.మా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫాం సాగు చేయాలని 5 ఎకరాల పైన ఉన్న రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశా వారికి విజ్ఞప్తి చేస్తున్న.హుస్నాబాద్ లో ఒక్క గుంట భూమి కూడా వృధా గా ఉండవద్దు,గౌరవెల్లి ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంత రైతులకు నీరు ఇచ్చే బాధ్యత నాదివైఎస్సార్ శంకుస్థాపన చేసిన తరువాత సొరంగం ఇతర పనులు పూర్తయ్యాయి. తరువాత కుర్చీవేసుకుని పూర్తి చేస్తామన్నారు చేయలేక పోయారు.

## చాపాడు మండల ఉపాధ్యక్షులుగా ఎస్సార్ బాల నరసింహారెడ్డి

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



చాపాడు మండల ఉప మండల అధ్యక్షులుగా చియ్యపాడు ఎంపీటీసీ వైఎస్ఆర్సిపి అభ్యర్థి, ఎస్సార్ బాల నరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చాపాడు లోని మండల పరిషత్ కార్యాలయ సభ భవనంలో ఉప మండల అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. 9 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎస్ఆర్ బాల నరసింహారెడ్డిని ఉప మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలనరసింహ రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారికి,కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్.అవినాష్ రెడ్డి గారికి,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారికి,చాపాడు ఎంపీపీ టి.లక్షుమయ్య యాదవ్ గారికి ,చాపాడు మండల ఎంపీటీసీ లకు కృతజ్ఞతలు తెలిపారు

## కేసీఆర్ అసెంబ్లీకి రావాలి: సీఎం రేవంత్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేసీఆర్ అసెంబ్లీకి రావాలి సీఎం రేవంత్

ఢిల్లీలో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. విలన్లు క్లైమాక్‌లోనే అరెస్ట్ అవుతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం

మాకుంది. కేంద్రంతో కలిసి పనిచేస్తాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. జల వివాదాలపై స్పష్టమైన రోడ్ మ్యాప్ ఉంది. కేటీఆర్ డ్రగ్స్ కేసులోనూ విచారణ కొనసాగుతుంది. కేటీఆర్, లోకేష్‌ల మీటింగ్ సంగతేంటి అని ప్రశ్నించారు.

## వనిపెంట గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మైదుకూరు నియోజకవర్గం లో కస్తూరిభా పాఠశాల చక్కటి వాతావరణం లో విద్యార్థులు , ఉపాధ్యాయులు పని చేస్తూ ఉన్నారని వారిని చూస్తుంటే సంతోషం అనిపిస్తుందని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆయన ఒనిపంట గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒక్క వనిపెంట గురుకుల పాఠశాల లో మాత్రమే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఎందుకు ఆ సమస్యలు వస్తున్నాయో తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపల్ ఆదేశించారు. పిల్లలకు ఉన్నతమైన భవిష్యత్తు అందించటమే నా లక్ష్యం.. స్కూల్ అభివృద్దే మా ధ్యేయమనీ సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే , స్కూల్ నందు రాజకీయాలు చేస్తే సహించేది లేదు.. అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అందరు ఉపాధ్యాయులు సంగటితంగా ఉండి పాఠశాల నిర్వహించాలని హితవుపలికారు. పాఠశాల సొంత కుటుంబం లా భావించి పని చేయాలనిపిలుపునిచ్చారు.పది రోజుల లో మారాలి. పనితనం లో మార్పు రావాలి. పాఠశాల అభివృద్ధి చెందాలని పుట్టా పిలుపు నిచ్చారు. పాఠశాల అభివృద్ధి కోసం ఏమీ కావాలి అన్నా చేసేందుకు ప్రభుత్వం సిద్ధం గా ఉందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయ డంక మోగించనుంది.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజాభిషానికి వ్యతిరేకంగా పాలన చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వనికి స్థానిక సంస్థల ఎన్నికల్లో చేదు అనుభవం తప్పదు

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంతో విసిగిపోయారు ఒకవైపు పెన్షన్ దారులకు 4000 పెన్షన్ ఇస్తామని చెప్పి కేవలం పాత పెన్షన్ కి పరిమితం చేసి అలాగే కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామని చెప్పి మహిళలకు స్కూటీలు ఇస్తామని చెప్పి కల్యాణ లక్ష్మి లో తులం బంగారు ఇస్తామని చెప్పి మా లక్ష్మి పథకం ద్వారా 2500 పేద మహిళలకు అందజేస్తామని చెప్పి విద్యార్థులకు స్కాలర్షిప్లు పెండింగ్లో పెట్టి ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు ఇచ్చిన 420 హామీలను తుంగలో తొక్కి ఈరోజు కేవలం ఎమ్మెల్యేలు మంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతూ అధికారం అనుభవిస్తున్నారు. ప్రజలలో ఏ వర్గానికి చెందిన ప్రజలు కూడా ఆనందంగా లేరు రియల్ ఎస్టేట్ రంగం గతంలో రాష్ట్రంలో ఈ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారి కుప్పకూలి లేలేని పరిస్థితిలో ఉంది దీని మూలంగా ఇట్టి వ్యాపారం పై ఆధారపడ్డ వ్యాపారస్తులు మధ్యవర్తులు మరియు ఇంటి నిర్మాణాలకు సంబంధించినకార్మిక వర్గం పని లేక ఉపాధి లేక విలవిలలాడుతున్నారు అలాగే స్కాలర్షిప్లు పెండింగ్లో ఉండి విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు ఈ మధ్యకాలం మనం కొన్ని మైనార్టీ పాఠశాలలను పరిశీలిస్తే కిరాయి చెల్లించినందున యజమానులు తాళాలు వేసిన సంఘటనలు కూడా చూసాం ఈ రాష్ట్రంలో సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడింది గతంలో కేసీఆర్ ఉన్నప్పుడు ఉత్తర భారత దేశ రాష్ట్రాల నుండి ప్రజలు ఇక్కడికి వలసగా వచ్చి లక్షల మంది జీవనోపాధి పొందేవారు కానీ మన దురదృష్టం ఈరోజు మన రాష్ట్రానికి సంబంధించిన కార్మిక వర్గాలకు చేతిలో ఎలాంటి పని లేకుండా పోయింది కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అధికారంలో రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాల హామీలను ప్రజలకిచ్చి ఈరోజు ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న మోసాన్ని ప్రజలు గ్రహించారు కాబట్టి రేపు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయం గతంలో కేసీఆర్ హయాంలో సుభిక్షమైన పాలన ఉండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించేవారు ఈరోజు ప్రజలు తిరిగి మళ్లీ కెసిఆర్ గారు ఉంటే బాగుండేది అంటూ వారు తమ బాధను చెప్పుకుంటున్నారు. అటు రాష్ట్రంలో కేసీఆర్ ఇటు వనపర్తి లో నిరంజన్ రెడ్డి ఉండి ఉంటే అటు రాష్ట్రం ఇటు వనపర్తి నియోజకవర్గ జెట్ స్పీడ్ తో అభివృద్ధి ఉండేదికావున రేపు రాబోయే రోజు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని జడ్పిటిసి మరియు ఎంపీటీసీ స్థానాలలో కెసిఆర్ నాయకత్వంలో మరియు వనపర్తి లో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో క్లీన్ స్వీప్ చేయడం ఖాయం.

# సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో గవర్నర్ విడిది:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్టీల్ బ్యాంక్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథి వెళుతూ. కలెక్టర్ కార్యాలయంలో స్వల్పకాల విడిది కోసం ఆగిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలి

**రాయచోటి జూలై 17 :(ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య తంబళ్లపల్లె నియోజకవర్గంలోని కురబలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు. గురు వారం ఉదయం కురబలకోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ప్రతిరోజు ఓపి ఎంత వస్తున్నారు, ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారని, వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా, దయాబెటిస్, హైపర్ టెన్షన్ తదితర సంబంధిత వ్యాధిగ్రస్తులు ఎంతమంది వస్తున్నారని, ప్రజలకు అవసరమయ్యే అత్యవసర మందులు కొరత ఏవేవి ఉన్నాయని తదితర అంశాలను కలెక్టర్ డాక్టర్ చక్రవర్తి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా లేదా వంటి అంశాలపై ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులను తెప్పించుటకు ఇండెంట్ ను ఎప్పటికప్పుడు తయారుచేసి పంపాలన్నారు. అలాగే మెడికల్ ఆఫీసర్లు ప్రజలతో మానవతా దృక్పథంతో మెలగాలని, తమ సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగేలా చూడాలని, ప్రజల నుండి సిబ్బంది యొక్క ప్రవర్తనపై అభిప్రాయాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని పీహెచ్సీలలో మెడికల్ అధికారులు ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలిగినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం లేదని వారు తమ ప్రవర్తనను మార్చుకొని ప్రజలతో సఖ్యతగా మెలగాలన్నారు. దయాబెటిస్, హైపర్ టెన్షన్, మేటర్నల్ హెల్త్, నియోనేటల్ హెల్త్, అభ ఐడి మ్యాపింగ్, తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని పిహెచ్సిలు పనిచేయాలన్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రతి 15 రోజులకు ఒకసారి మండల ప్రత్యేక అధికారి, ఎమ్మార్వో, ఎంపీడీవో అంగన్వాడి సెంటర్లు, స్కూల్లు పిహెచ్సి ఎస్ డబ్ల్యూ పిసి, హాస్టల్లో విజిట్ చేయాలని వచ్చిన ప్రతిసారి విజిటర్స్ బుక్ నందు మీ అభిప్రాయాలను అందులో నమోదు చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో పరిశుభ్రత ఇంకా మరింత మెరుగుపడేలా చూడాలని డాక్టర్ మరియు సిబ్బందికి తెలియజేశారు.అనంతరం కురబలకోట చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి) పరిశీలించిన జిల్లా కలెక్టర్ కురబలకోట గ్రామ పంచాయతీలో ఎన్ని గృహాలు ఉన్నాయి, ఎంతమంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు, రోజూ ఎంత చెత్త వస్తుంది, సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేస్తున్నారు, తడి చెత్త పొడి చెత్త విడివిడిగా వేరు చేస్తున్నారా లేదా, నేడు ఎంత మంది నుంచి చెత్త సేకరించారు, గృహాల నుండి చెత్తను ఏ సమయం నుండి ఏ సమయం లోపల సేకరిస్తున్నారు, ట్రై సైకిల్, ఆటోలు ఎన్ని ఉన్నాయని, శానిటేషన్ వర్కర్లకు జీతభత్యాలు ఎప్పటివరకు ఇచ్చారు, ఈ ఎరువును అమ్ముతున్నారా తీసుకెళ్ళుటకు రైతులు ముందుకు వస్తున్నారా, 15 వ ఆర్థిక సంఘం నిధులు ఎంత ఉన్నాయి సంబంధిత వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అన్ని గ్రామాల్లో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండే ఇంటింటి నుండి తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా సేకరించి చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్ అంగళ్లు, కురబలకోట పాజిటివ్ రెస్పాన్స్ 85 శాతం ప్రజల నుండి అభిప్రాయాన్ని తెలిపారని ఇంకా మంచి

పురోగతి సాధించాలన్నారు. అలాగే మట్లి వారి పల్లి నందు గ్రీన్ అంబాసిడర్ల కొరత, వారి జీతభత్యాలకు నిధుల కొరత, ట్రై సైకిల్స్ ద్వారా చెత్త సేకరించుటకు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్ళుటకు దాదాపు రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం వస్తున్నదని అందువల్ల ఆ గ్రామాలలో కొంత వెనకబడి ఉన్నామని ఎంపీడీవో తెలిపారు. చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి)తడి పొడి చెత్తను వేరు చేయుటకు చెత్తంతా రోడ్డు పైన వేసారని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధనుంజయలు, ఎంపీడీవో గంగయ్య, డాక్టర్ చక్రపాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురజాలలో కుమారస్వామి న్యాయవాదికి ఘన సన్మానం

**గురజాల, ఉదయం న్యూస్, జూలై 17:**



పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడి గా రెండవ సారి ఏకగ్రీవం గా ఎన్నికైన కమదన కుమారస్వామి కి గురజాల పట్టణం లో న్యాయవాద మిత్రులు మరియు గుమస్తాల ఆధ్వర్యం లో గురువారం గురజాల లోని అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్రా చిన కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, కలివెల ప్రభుదాసు, కనకం ఆదినారాయణ, దొప్పలపూడి లింగరాజు, నిమ్మల శ్యామలాదేవి, జక్కా చెన్నకేశవరావు, కత్తి చలమరాజు, చల్లా తిరుమలేశ్వరావు, దార్ల కిరణదాస్, షేక్ నాగూర్, మస్తాన్, పోతుల కనకరాజు, కొడిదేటి శ్యామలరావు, డి చంద్రయ్య, చల్లా అనిల్, న్యాయవాది గుమస్తాలు కర్రా గిరిబాబు, పాటి సతీష్, గడిపూడి ఆదినారాయణ, అక్కిరాజు విష్ణు కుమార్, సుందరగిరి సాయబా, ఎం దుర్గాప్రసాద్, బాలు తదితరులు పాల్గొని శుభాకంక్షాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనిగ్రేస్ యేసయ్య సన్మానం చేశారు.

# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**నునుసురాళ్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు .గురువారం రోజున పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు ఆదేశాల మేరకు తుగ్గలి మండల పరిధిలోని గల నునుసురాళ్ల గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో ప్రభుత్వం ప్రజలకు అందజేసిన సంక్షేమ ఫలాల గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు ఏడాది పాలనలో ప్రభుత్వం పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల గురించి,తల్లికి వందనం పథకం గురించి, త్వరలో అందజేసే అన్నదాత సుఖీభవ పథకం గురించి,ప్రభుత్వం అందజేస్తున్న దీపం పథకం గురించి మరియు త్వరలో మహిళలకు కొరకు ప్రవేశపెట్టనున్న ఉచిత బస్సు ప్రయాణం సేవల గురించి వారు ప్రజలకు వివరించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని వారు తెలియజేశారు.రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంతో,పత్తికొండ నియోజకవర్గం నందు శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు నాయకత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వారు తెలియజేశారు. రాష్ట్రానికి వస్తున్న కంపెనీల ద్వారా యువతకు మంచి ఉద్యోగాలు లభిస్తాయని వారు ప్రజలకు వివరించారు.కూటమి ప్రభుత్వం వలన ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి సాధ్యమవుతుందని వారు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి, మాజీ సర్పంచ్ పెండేకల్ బర్మా వీరేష్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాముడు, బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్,డీలర్ రవి,ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొందిమడుగుల మోహన్, మునీశ్వర్ గౌడ్,తదితర మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దాచేపల్లి మార్కెట్ యార్డ్ లో జరిగిన కిసాన్ మేళా

**ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టిటిడి బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి**

**దాచేపల్లి, ఉదయం న్యూస్, జూలై 17 :**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, మండల కేంద్రమైన దాచేపల్లి లోని నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నిర్వహించిన "కిసాన్ మేళా" కార్యక్రమం నందు పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ ఏ యన్ జి ఆర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డా. జి శివన్నారాయణ, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఏ యన్ జి ఆర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డా. పి.వి సత్యనారాయణ, పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి యమ్. జగ్గారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా కిసాన్ మేళాకు విచ్చేసిన రైతుల పేర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాంకేతిక ప్రదర్శనలు, వ్యవసాయం లో వినియోగించే పరికరాల గురించి అధికారులు లైవ్ డెమోనిస్ట్రేషన్ ఇవ్వడం జరిగింది. వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లు సందర్శన, డిపార్ట్మెంట్ ఇన్ఫర్మేషన్ షేరింగ్ లో నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటుచేసిన ఆధునిక వ్యవసాయ పనిముట్లను, ప్రదర్శనలో భాగంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి నూతన ఆవిష్కరణలను, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ

శాఖ, ఉద్యానవన శాఖ, మరియు రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, మత్స్యశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (విద్య ద్వారా పంట సంరక్షణ) రైతు సాధికార సంస్థ ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం( ఏపీ సిఎన్ ఎఫ్) మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ట్రాక్టర్ డీలర్లు ఏర్పాటు చేసిన ట్రాక్టర్ల ప్రదర్శనను పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంకేతిక ప్రదర్శనలు, వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను సందర్శించారు.

# విద్యుత్ చోర్యంపై అధికారుల తనిఖీలు ఆపై అధికారులతో సమీక్ష సమావేశం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం మండలంలో వివిధ గ్రామాల్లో 40 మంది విద్యుత్ సిబ్బందితో 24 బ్యాచులుగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 55 కేసులు నమోదు అయ్యాయి.రెండు లక్షల వరకు అపరాధ రుసుముగా విధించారు. అనంతరం లైన్ ఇన్స్పెక్టర్,లైన్మెన్ హెల్పర్స్ మరియు ఎనర్జీ అసిస్టెంట్ లతో మండల విద్యుత్ కార్యాలయం వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మైదుకూరు డివిజన్ పరిధిలో అగ్రికల్చర్ బకాయిలు 3.59 కోట్లు, ఎస్సీ,ఎస్టీ బకాయిలు 4.0 కోట్లు మరియు బిల్ స్టాప్ రూపంలో కలెక్షన్ కొరకు స్పెషల్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ ఈ.ఈ ఎన్.భరణి కృష్ణ తెలియజేశారు.కరెంట్ బిల్లులు సకాలంలో చెల్లించుట కొరకు బిల్ పైన ఉండే క్యూఆర్ కోడ్ ద్వారా బిల్లులు చెల్లించాలని,బిల్లు ఇచ్చిన 14 రోజుల లోపల చెల్లించినచో సర్చార్జి నుండి మినహాయింపు పొందుతారని తెలియజేశారు. విద్యుత్ చోర్యం అరికట్టి,సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ.ఈ భరణి క్రిష్ణ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణకై బకాయిలపై అధికారులకు దిశా,నిర్దేశం,సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. మండలంలో ఎక్కడైనా పోల్స్ కానీ కేబుల్ కానీ డ్యామేజ్ అయిన ఎడల మీరు వాట్సాప్ ద్వారా ఏ.ఈ కి గానీ డి.ఈ బద్వేల్ వారికి పంపించి వెంటనే మరమ్మతులు చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు ఈ.ఈ ఎన్.భరణి కృష్ణ డి.ఈ.ఈ కులాయప్ప,ఏ.ఏ.ఓ.శివ కుమార్,డి.ఈ.ఈ జె.శ్రీకాంత్ మైదుకూరు,ఈ.ఈ.రవిచంద్ర పోరుమామిళ్ల మరియు ఏ.ఈ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరిట ఆన్ లైన్ మోసాలు

**రాయచోటి, జులై 17: (ఉదయం ప్రతినిధి)**

ఇటీవల కాలంలో ఆన్లైన్ ద్వారా నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు యువతకు సూచించారు. గురువారం రాయచోటి లోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకరుల సమావేశంలో ఆన్లైన్ మోసాలపై పలు వివరాలను విపులంగా వివరించారు .నకిలీ కంపెనీలు, ఫేక్ నోటిఫికేషన్లు, జాతీయఅంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల పేరిట మోసగాళ్ళు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎక్కువ మంది యువత అధిక ఆదాయం ఆశతో, విదేశీ అవకాశాల పేరుతో మోసానికి గురవుతున్నారు.

మోసగాళ్లు యూపీఎస్సీ, ఎస్ఎస్సి, ఆర్ఆర్బి, ఏపీపీఎస్సీ వంటి సంస్థల పేరు తో, ఇతర ఆకర్షణీయమైన సంస్థల పేరుతో, ఫేక్ అపాయింట్మెంట్ లెటర్లు సృష్టిస్తున్నారు. ఒక్కసారి ఫీజు చెల్లిస్తే ఉద్యోగం ఖాయం అనే నకిలీ వెబ్సైట్లు/డొమెయిన్లు ఉపయోగించడం (ఉదా: %govtjobs-career.com% వంటివి). ఐటీ ఇతర దేశాల్లో ఉద్యోగాలు ఉన్నాయని చెబుతారు. ప్రాసెసింగ్ ఫీజు, వీసా ఛార్జీలు పేరిట పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుంటారు. ఇంటర్వ్యూ లేకుండా, నేరుగా ఆఫర్ లెటర్ పంపిస్తారు అప్రమత్తంగా ఉండండి.జాబ్ అప్లికేషన్ పేరిట వ్యక్తిగత డేటా తీసుకొని అక్రమంగా ఉపయోగించడం.



బ్యాంక్ డీటెయిల్స్, ఓటిపిలు, ఆధార్ కార్డ్, ఫాన్ కార్డ్ సమాచారం తీసుకుంటారు జాగ్రత్త.ఎస్పీ నిరుద్యోగ యువతకు కొన్ని సూచనలు చేశారు..ఉద్యోగ నోటిఫికేషన్లను మాత్రమే అధికారిక వెబ్సైట్లలో పరిశీలించండ□(□<□: %https://www.ap.gov.in, https://ssc.nic.in) %ఇంటర్వ్యూ లేకుండా నేరుగా ఉద్యోగం ఇస్తామంటే అనుమానం ఉందేమో గ్రహించండి. ఎటువంటి ఉద్యోగానికైనా డబ్బు అడిగితే అది మోసం కావచ్చు. వ్యక్తిగత సమాచారం/బ్యాంక్ డీటెయిల్స్ ను ఎవరికీ పంపించవద్దు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కూడా ఇలాంటి మోసాల గురించి చైతన్యం చేసి అవగాహన పరచండి.ఫిర్యాదు ఇలా చేయండి.సైబర్ హెల్ప్లైన్: 1930 నంబర్కు డయల్ చేయాలని సూచించారు సైబర్ క్రైమ్ పోర్టల్: %www.cybercrime.gov.in %అత్యవసర సమాచారం కోసం, మీ సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ సెల్ను సంప్రదించండి.అప్రమత్తతే రక్షణ అని, ఆఫర్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నా, నిజమ్కైన ధృవీకరణ లేకుండా ఎటువంటి ఆర్థిక లావాదేవీ చేయకూడదని, కొత్త కొత్త రూపాలలో మోసగాళ్లు వస్తున్నారని నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు.

# చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !

దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం.. బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదిం పులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు- ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు- ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు- దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపుతున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వ ర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయి నా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

# ముఖం చాటేసిన వర్షాలు

## నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన

## వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం



**వరంగల్:** అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు- వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు- వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు- వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు- మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు- లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు- వర్షపాతం నమోదైంది.

# దరఖాస్తులు పరిశీలించాక కొత్త కార్డులు

**ఆన్‌లైన్‌లో పరిశీలన అయ్యాక జారీ**




నిజామాబాద్: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర ప్రక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తాం అని అన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్‌లు నిర్వహించి కార్డుల పంపిణీ చేసే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సి ఉందని చెబుతున్నారు. సీఎం సందేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్‌వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు-, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్తగా రేషన్ కార్డులతో పాటు-, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చే ప్రక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్‌లలో ప్రజా పాలన మీటింగ్‌లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లికేషన్లు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యులను చేర్చటం, కార్డుల జారీ ప్రక్రియ నిర్వహిస్తోంది. అప్లికేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్‌లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజాప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో కూడా తమకు రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిపత్రాలు ఇచ్చారు. కొత్త కార్డులను జారీ చేయడంతో పాటు-, మెంబర్లను చేర్చడం పై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. దీంతో ప్రతి జిల్లాలో వేలాది సంఖ్యలో అప్లికేషన్లు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.



# పహల్గామ్ దాడిలో సంచలన విషయాలు

**హంతక మూఠా సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు**

శ్రీనగర్: పహల్గామ్ ఉగ్ర దాడి యావత్తు దేశాన్ని కాకుండా ప్రపంచాన్ని కలవరపాటుకు చేసింది. నలుగురు ముష్కరులు తుపాకులతో చెలరేగిపోయారు. మహిళలు, పిల్లల్ని వదిలేసి భర్తలను చంపేశారు. ఇలా 26 మందిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు. ఇక ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన స్థానికులను అరెస్ట్ చేశారు. అలాగే సంఘటనాస్థలిలో ఉన్న ప్రత్యక్ష సాక్ష్యులను అధికారులు విచారించారు. అయితే పహల్గామ్‌లో ఉగ్రవాదులు తమ పని పూర్తి చేశాక.. సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షి ఒకరు అధికారులకు వెల్లడించాడు. ఆ దృశ్యాలను ప్రత్యక్షంగా చూసినట్లుగా పేర్కొన్నాడు. ఇక ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. బాట్కోట్ నుంచి పర్వైజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్కు నుంచి బషీర్ అహ్మద్ జోథర్‌గా గుర్తించారు. బాట్కోట్, హిల్ పార్క్ రెండు ప్రాంతాలు కూడా పహల్గామ్‌లోనే ఉన్నాయి. విచారణలో ముగ్గురు ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారు. ఉగ్రవాదులు... లష్కరే తోయిబాతో అనుబంధంగా ఉన్న పాకిస్థాన్ పౌరులుగా నిర్ధారించారు. హిల్ పార్కులోని ఒక గుడిసెలో ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారు. ఆహారం, లాజిస్టికల్ మద్దతు అందించారు. ఇక పర్వైజ్, బషీర్‌ను చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివార) చట్టం, 1967లోని సెక్షన్ 19 కింద అరెస్టు చేశారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని దర్యాప్తు అధికారి మీడియాకు తెలిపారు. ఇక ప్రత్యక్ష సాక్షి దర్యాప్తు సంస్థతో కీలక విషయాలు పంచుకున్నాడు. 26 మందిని చంపిన తర్వాత ముగ్గురు ఉగ్రవాదులు వెళ్లిపోతుండగా తనను ఆపారని చెప్పాడు. కల్మా పఠించమని అడిగారని.. తాను స్థానిక యాసలో మాట్లాడడంతో తనను విడిచిపెట్టేశారని పేర్కొన్నాడు. అనంతరం సంతోషంగా నాలుగు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారని చెప్పుకొచ్చాడు. ఇక పర్వైజ్, బషీర్ కొండ దగ్గర నిలబడి.. ఉగ్రవాదుల వస్తువులను చూసుకున్నారని వెల్లడించాడు. కాల్పులు అయిపోయాక.. ముష్కరులు వస్తువులు తీసుకుని వెళ్లిపోయారని పేర్కొన్నాడు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకుని ముష్కరులు దాడి చేశారు. మతం ఆధారంగా దాడి చేశారు. ముస్లిం వ్యతిరేకులను 26 మందిని చంపేశారు. అయితే ఈ దాడిలో నలుగురు ఉగ్రవాదులు పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు




అమరావతి: అమరావతి రాజధానిలో మరికొంత భూసేకరణ అవసరమని భావించి, ఇటీవల కేబినేట్‌లో తీర్మానించారు. మరో 40వేల ఎకరాలు సేకరించేందుకు అంగీకరించారు. దీంతో ఇప్పుడు రాజధాని గ్రామాల్లో అలజడి చెలరేగుతోంది. ఇప్పటికే భూములు ఇచ్చినరైతులకు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం దక్కలేదు. మళ్లీ భూములనగానే రైతుల్లో గుబులు మొదలయ్యింది. 40వేల ఎకరాలు అంటేమామూలు విషయం కాదు. అయితే రైతుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచే ప్రక్రియను వేగవంతం చేశారు. భూమి లేని పేదలకు ఇస్తున్న పెన్షన్ల సంఖ్యను పెంచారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలును ఒకటీ- రెండు రోజుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. అలాగే మెడికల్ క్యాంపులు, ఇతరత్రా కార్యక్రమాలూ చేపట్టారు. భూ సమీకరణ ప్రక్రియ చేపడుతున్నారా లేదా అనే అంశంపై సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి కంపెనీల ఏర్పాటు- కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడే సమీకరించాలా? లేదా కొంత కాలం వేచి ఉండాలా అనే ఆలోచనలో పడ్డట్లు- తెలిసింది. 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ- సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ ప్రక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే . పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ ప్రక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపారు. ఈలోపు వారందరూ గత పూలింగ్ ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేశారు. అనంతరం పూలింగ్‌కు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతోపాటు- గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అథారిటీ- ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయడం లేదు. అమితు ప్రభుత్వానికి వీలైనప్పుడు ప్రక్రియ చేపడుతుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితి ఏమీ నిర్ధారించనందున ప్రభుత్వానికి వీలైన సమయంలో నిర్ణయం అమలు చేస్తుందని వివరించారు. సమీకరణ నిలిపేశారనే వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా పూలింగు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిలిపేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు.

# రోడ్డుపక్కన పసికందు వదిలివేత అక్కున చేర్చుకున్న గ్రామస్థులు

జనగామ: జిల్లాలో ఓ దారుణ ఘటన చోటు-చేసుకుంది. కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది. పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జనగామ జిల్లాలో ఇప్పుడు కలకలం సృష్టించింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తుండటంతో.. సమీపంలోని స్థానికులు నిద్ర లేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. నడిరోడ్డుపై ముక్కు పచ్చలారని పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి.. స్నానం చేయించింది. ఖిలాషాపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్రుల కోసం చుట్టు-పక్కల అంతా వెతికినా లాభం లేకపోయింది.

# ఓటిటికి రెడీ అవుతున్న తమ్ముడు



వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్.. ఈసారి కెరీర్‌లో నిలబడాలంటే ఖచ్చితంగా హిట్ కొట్టాలనే ఉద్దేశంతో 'తమ్ముడు' సినిమాకు ఓకే చెప్పారు. కానీ దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. వర్ష బొల్లమ్మ - సప్తమి గౌడ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం,
జూలై 4న థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్‌తో కలెక్షన్ల
పరంగా బలహీనపడింది. ఈ మూవీతో హిట్ కొట్టాలని అనుకున్న నితిన్ కలలు కల్లలయ్యాయి. బాక్సాఫీస్ జర్నీ ప్రారంభించినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఈ చిత్రం పాజిటివ్ రిజల్ట్ చూపించలేకపోయింది. కీలకమైన వీకెండ్‌లోనూ కనీస కలెక్షన్ కూడా రాలేదు. దీంతో, చిత్రబృందం త్వరగానే ఓటీటీ రిలీజ్‌కు మారుతున్నట్లు- తెలుస్తోంది.

ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఆగస్టు 1 నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేస్తుందిని తెలుస్తుంది.






# ఆగస్ట్‌లో రాజాసాబ్ ఫస్ట్ సింగిల్

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రభాస్‌కి ఉన్న స్థానం ప్రత్యేకమైనది. 'బాహుబలి' తర్వాత ఆయన సెలబ్రిటీ- స్టేటస్ అంతర్జాతీయంగా పెరిగింది. దీంతో ఆయన ప్రతి సినిమా మీదా అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన అంచనాలు నెలకొంటున్నాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మాస్ ఎంటర్-టైనర్ 'ది రాజా సాబ్' మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ నుండి రీసెంట్‌గా విడుదలైన టీజర్‌లో ప్రభాస్ విభిన్న లుక్స్‌తో, కామెడీ, హీరోయిజం రెండు చూపించి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభాస్‌తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని క్లియర్‌గా అర్థం అవుతుంది. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్,రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, తాజాగా ఈ మూవీ నుంచి ఇప్పుడు మరో ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. అదే ఫస్ట్ సింగిల్ గురించి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఇది ప్రభాస్ పైనే డిజైన్ చేసిన సోలో మాస్ సాంగ్ అని సమాచారం. ప్రస్తుత టాలీవుడ్ ట్రెండ్‌ను బట్టి చూస్తే, థమన్ సాగే మాస్ బీట్, విజువల్స్‌తో ఈ పాటకు మంచి వర్షన్ వచ్చే అవకాశం ఉందట. ఇటీ-వలే విడుదలైన టీజర్‌కి మాస్ రెస్పాన్స్ రాగా, థమన్ అందించిన మ్యూజిక్‌కి ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇదే ఊపులో, తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం ప్రభాస్‌పై ప్రత్యేకంగా తెరకెక్కిన సోలో సాంగ్‌కు కూడా, తన మాస్ మేజిక్‌ని చూపించబోతున్నారట.

# తల్లిదండ్రులైన కియారా, సిద్దార్థ దంపతులు

బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు



తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా-సిద్ధార్థ్‌లు సోషల్ మీడియాలో తెలుపుతూ.. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకోచ్చింది. షేర్షా' సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 28న తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు-

కియారాతో పాటు- సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా ప్రస్తుతం హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న వార్ 2 చిత్రంలో నటిస్తుంది. సిద్ధార్థ్ మల్హోత్రా జాన్వీ కపూర్‌తో కలిసి పరమ్ సుందరి అనే సినిమాలో నటిస్తున్నాడు.

## వైరల్ వయ్యారితో మరోసారి దేవి మ్యాజిక్!



టాలీవుడ్‌లో మ్యూజికల్ హిట్స్ అంటే ఎక్కువగా గుర్తొచ్చే మ్యూజిక్ డైరెక్టర్స్ లలో దేవి శ్రీ ప్రసాద్ పేరు టాప్ లిస్టులో ఉంటుంది. ఎన్నో బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ తో ప్రేక్షకుల మన్ననలు పొందిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ తాజాగా "జూనియర్" సినిమాలోని "వైరల్ వయ్యారి" పాటతో మరోసారి తన టాలెంట్‌ను నిరూపించుకున్నాడు. కొత్త హీరో కిరీటి రెడ్డి, శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ సినిమాలో.. ఈ మెలోడియస్ అండ్ మాస్ మిక్స్ చేసిన పాట హిట్ అయి, ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది.ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పాటకు రీల్స్ మోత మొదలైపోయింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేకుండా వయ్యారి పాట ప్రతి ఫోన్‌లో వినిపిస్తోంది. డీఎస్పీ కంపోజ్ చేసిన మ్యూజిక్ మాత్రమే కాదు, క్యాచీ లిరిక్స్ కూడా ట్రెండ్ అవుతున్నాయి. సంగీత ప్రవాహానికి తోడు, శ్రీలీల ఎక్స్‌ప్రెషన్స్, కిరీటి ఎనర్జీ పాటను మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి.ఈ పాట ప్రత్యేకత ఏమిటంటే.. కొత్త హీరో కోసం డీఎస్పీ వేసిన సంగీతం ఇది. స్టార్ హీరో లేకపోయినా.. అలాంటి హై ఎనర్జీ సాంగ్ ఇవ్వగల శక్తి డీఎస్పీకే సాధ్యమవుతుంది. తను చేసే ప్రతీ పనిలోనూ డెడికేషన్, కష్టపడే పనితనం కనిపిస్తాయి. అందుకే చిన్న సినిమాగా స్టార్ట్ అయిన "జూనియర్" మూవీకి నేషనల్ లెవెల్ రిచ్ వచ్చింది.ఇటీవల కాలంలో పుష్ప 2, తండేల్, కుబేరా సినిమాలకి సంగీతం అందించిన డీఎస్పీ.. ఇప్పుడు "జూనియర్" పాటతో మరో మ్యూజిక్ సంచలనం నమోదు చేశాడు. ఆయన్ని ఎందుకు హిట్ మెషీన్ అంటారో మరోసారి రుజువైంది. పాటలతో సినిమాల రేంజ్‌ను పెంచగల సత్తా ఉన్న మ్యూజిక్ డైరెక్టర్ అని చెప్పకనే చెప్పాలి.ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పాటకు డ్యాన్స్ చేసే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇక డీఎస్పీ చేసిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా సినిమాలో హైలైట్ అయ్యే అవకాశం ఉంది. "కుబేరా" టీజర్‌లో వినిపించిన బీజీఎమ్ ఇప్పటికే ప్రేక్షకులను ఫిదా చేసింది. అలాగే "వైరల్ వయ్యారి" పాట సినిమా రిలీజ్‌కి ముందు ఓ స్పెషల్

## ఏ సినిమాలో నటించకున్నా హిట్ కొట్టబోతున్నా
## బాహుబలి రీ రిలీజ్ పై రానా వ్యాఖ్య

రాజమౌళి సృష్టించిన కలాఖండం బాహుబలి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అక్టోబర్ 31న దీన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. అయితే రెండు పార్టులను కలిపి ఒకే దాంట్లో చూపిస్తామని ఇప్పటికే రాజమౌళి ప్రకటించారు. రెండు పార్టులు అంటే రన్ టైమ్ భారీగా ఉంటుందనే ప్రచారం మొదలైంది. కొందరేమో 5 గంటలు ఉంటుందని.. ఇంకొందరేమో 4 గంటలకు పైగా ఉంటుందని పోస్టులు పెడుతున్నారు. మరీ అన్ని గంటలు అంటే థియేటర్లలో ప్రేక్షకులు చూస్తారా అంటూ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఈ టైమ్ లో హీరో రానా స్పందించారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'కొత్తపల్లిలో ఒకరోజు' మూవీ 18న రిలీజ్ కాబోతోంది. రానా వరుసగా ప్రమోషన్లలో పాల్గొంటున్నాడు.ఓ ఇంటర్వ్యూలో బాహుబలి రన్ -టైమ్ గురించి ప్రశ్న ఎదురవగా స్పందించాడు.






# రవితేజకు పితృవియోగం

### రాజగోపాల్ మృతికి పలువురు సంతాపం

టాలీవుడ్‌లో మరో విషాదం నెలకొంది. మాస్ మహారాజా రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా వయో భారం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాదులోని రవితేజ నివాసంలో తుది శ్వాస విడిచారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వారి కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ వృత్తి రీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసేవారు. ఈ నేపథ్యంలో ఆయన పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయాల్సి రావడంతో తాను అనేక ప్రాంతాలు చిన్నప్పుడే తిరగాల్సి వచ్చిందని రవితేజ పలు సందర్భాలలో పంచుకున్నారు. అలా అనేక ప్రాంతాలలో పనిచేస్తూ రావడంతోనే రవితేజకు అనేక యాసలు ఒంటబట్టాయని కూడా సన్నిహితులు చెబుతూ ఉంటారు.
ఇక రాజగోపాల్ రాజుకు
ముగ్గురు కుమారులు రవితేజ, రఘు, భరత్ రాజు. ఇక భూపతి రాజు రాజగోపాల్ రాజు స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్ లోని జగ్గంపేట. మెగాస్టార్ చిరంజీవి సహా చాలా మంది ప్రముఖులు రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలియ జేస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా.. సోదరుడు రవి తేజ తండ్రి రాజ గోపాల్ రాజు గారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన్ని ఆఖరిసారిగా వాల్తేర్ వీరయ్య సెట్లో కలిశాను. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి నా హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను.

## వార్-2పై పెరుగుతున్న అంచనాలు

### డిఫరెంట్ రోల్‌తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ




ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్‌కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది. తాజాగా విడుదలైన ఈ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో ఎన్టీఆర్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. మాస్క్‌తో, టెన్నింగ్ గ్లాస్‌లు ధరించి, బ్లాక్ గేర్‌లో కనిపించిన ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్‌కి ఫుల్ మాస్ హై ఇచ్చింది. ఆయన ఎక్స్ వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకోవడం కూడా
మరో హైలైట్. ఇక అభిమానులు 'విలన్ అయినా వీర్‌గా ఉన్నాడు', 'డార్క్ షేడ్స్‌లో ఎన్టీఆర్ ఓ రేంజ్' అంటూ కామెంట్లతో సోషల్ మీడియాలో ముంచెత్తుతున్నారు.

# వోడ్కా బాటిల్‌తో రకుల్ లవ్ షురూ!



'కెరటం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన రకుల్ ప్రీత్ సింగ్ లక్కీగా 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత రకుల్ ప్రీత్ సింగ్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తక్కువ సమయంలోనే టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ సినిమాలు చేసింది. తెలుగులో ఒకానొక సమయంలో మహేష్ బాబు వంటి స్టార్ హీరో సినిమాకు డేట్లు ఇవ్వలేక పోయింది. మహేష్ బాబుతో ఈమె బ్రహ్మోత్సవం సినిమాలు చేయాల్సి ఉండగా డేట్లు లేకపోవడంతో ఆ సినిమా నుంచి తప్పుకుందని టాక్. మహేష్ బాబుతో ఆ తర్వాత స్పైడర్ సినిమాను చేసిన విషయం తెల్సిందే. ఇలా ఎంతో మంది టాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసింది.టాలీవుడ్‌లో దాదాపు ఐదేళ్ల పాటు బిజీ బిజీగా గడిపిన రకుల్ ప్రీత్ సింగ్ మెల్ల మెల్లగా ప్రాభవం కోల్పోతూ వచ్చింది. ఒకసారి నటించిన హీరోలు మరోసారి ఈమెతో నటించేందుకు ఆసక్తి చూపించక పోవడంతో టాలీవుడ్‌లో ఆఫర్లు తగ్గాయి. ఆ సమయంలో లక్కీగా బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. తక్కువ సమయంలోనే బాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేసింది. అయితే అక్కడ కూడా ఆశించిన స్థాయిలో విజయాలను సొంతం చేసుకోలేక పోయింది. రెండేళ్ల పాటు బాలీవుడ్‌లో సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్ అక్కడ కూడా ఆఫర్లు లేకపోవడంతో ప్రస్తుతం అవకాశాల కోసం వెతుక్కుంటోంది. తాజాగా ఈమె ఫరాఖాన్ షో లో పాల్గొంది. ఆ సమయంలో జాకీ భగ్నానీతో ప్రేమ గురించి చెప్పుకొచ్చింది.గత సంవత్సరం జాకీ భగ్నానీతో రకుల్ ప్రీత్ సింగ్ పెళ్లి జరిగింది. వీరిద్దరి మధ్య పరిచయం ఎప్పుడు ఏర్పడింది, వీరి ప్రేమ ఎప్పటి నుంచి సాగుతుంది అంటూ చాలా మందిలో ప్రశ్నలు ఉన్నాయి. వాటన్నింటికి ఫరాఖాన్ కుకింగ్ వ్లాగ్ సందర్భంగా రకుల్ ప్రీత్ సింగ్ చెప్పుకొచ్చింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ... కోవిడ్ 19 లాక్డౌన్ సమయంలో మొదటి సారి జాకీని కలిసినట్లు ఆమె చెప్పుకొచ్చింది. ఆ రోజు తన సోదరుడి పుట్టిన రోజు కావడంతో పార్టీ కోసం కజిన్స్ అంతా వోడ్కా బాటిల్ కోసం వెతికాం. ఆ సమయంలో అందరం కరోనా కారణంగా పీపీఈ కిట్లను ధరించి ఉన్నాం. అప్పుడే జాకీ ఇంటికి చేరుకున్నాం. ఆ సమయంలో కనీసం షేక్ హ్యాండ్ ఇచ్చే పరిస్థితి కూడా లేదు.జాకీ ఇంట్లో ఉన్న వోడ్కా బాటిల్‌ను కూడా శానిటైజ్ చేసి తీసుకున్నామని రకుల్ నవ్వింది. అదే సమయంలో నా వద్ద ఉన్న వోడ్కా బాటిల్‌ను వాళ్లు తీసుకున్నారు. కానీ వారు నన్ను పార్టీకి పిలవలేదు అని నవ్వుతూ అన్నాడు. కొన్ని రోజుల తర్వాత రకుల్, ఆమె సోదరుడు మరోసారి జాకీ భగ్నానీ ఇంటికి వెళ్లారు. అప్పుడు జాకీ తన ఇంట్లో వండిన ఫుడ్‌ను సర్వ్ చేశాడట. అలా ఇద్దరి మధ్య వోడ్కా బాటిల్ కారణంగా పరిచయం అయిందని, ఆ తర్వాత పరిచయం స్నేహంగా మారిందని, ఆ స్నేహంను ప్రేమగా మార్చుకున్నట్లు రకుల్, జాకీ భగ్నాని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వైవాహిక జీవితాన్ని వీరిద్దరూ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమాల్లో ఆఫర్ల కోసం ఎదురు చూస్తూనే ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,